విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 308 | బుధవారం 11-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## వేములవాడ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయం

**వేములవాడ, జూన్ 10:** వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 11, 12 వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పను లకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులతో వేములవాడ పురపాలక సంఘం పరిధి లోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నా మని తెలిపారు. ఒకవైపు పట్టణ అభివృద్ధి మరోవైపు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామ న్నారు. గత పాలకులలాగా ఇచ్చిన మాట తప్పకుండా ఎన్నికల హామీ నెరవేర్చే విధంగా కార్యాచరణతో పని చేస్తున్నామన్నారు. మూలవాగుపై రెండో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి పది సంవత్సరాలు గడిచిన గత పాలకులు పట్టించుకోలేదని, బ్రిడ్జి నిర్వా సితులకు పరిహారం కూడా ఇవ్వలేదని అన్నారు. తాము అధికారం లోకి వచ్చాక బ్రిడ్జి నిర్వాసితులకు సైతం పరిహారం అందించామని, వర్షాకాలంలో బ్రిడ్జి నిర్మాణం మొదలుపెడితే సాంకేతికంగా ఇబ్బం దులు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మంత్రుల శాఖల్లో భారీ మార్పులు

## పలువురి పోర్ట్‌ఫోలియోలు మారే అవకాశం!

- ఢిల్లీలో రెండో రోజూ సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు
- రాహుల్, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో భేటీ - సునీల్ కనుగోలుతోనూ సుదీర్ఘంగా సమావేశం
- అధిష్ఠానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్ - ఎస్సీ వర్గీకరణ, కులగణనపై రాష్ట్రంలో రెండు
- బహిరంగ సభలు నిర్వహించాలని టీపీసీసీ నిర్ణయం - రాహుల్‌గాంధీ, ఖర్గేను ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ, జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల శాఖల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపుతోపాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలనూ మార్చే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలో ఇదే అంశంపై అధిష్ఠానం పెద్దలతో విస్తృత చర్చలు జరుపుతున్నారు. సోమవారం ఢిల్లీకి వచ్చిన రేవంత్.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో గంటకు పైగా చర్చించారు. తిరిగి మంగళవారం పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రుల శాఖల మార్పు పైనే చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సీఎం రేవంత్‌తో కలిపి మంత్రివర్గంలో ఇప్పటికే 12 మంది ఉండగా, కొత్తగా మరో ముగ్గురికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. దీంతో కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయించాలనే అంశంపై నిర్ణయించేందుకుగాను.. ప్రస్తుత ఎవరెవరివద్ద ఏయే మంత్రిత్వ శాఖలు ఉన్నాయనే దానిపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులెవరు? వారి పనితీరు ఎలా ఉంది? అనే విషయాలపై రేవంత్‌రెడ్డిని రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థిక, నీటిపారుదల, రెవెన్యూ తదితర ప్రధాన శాఖల పనితీరు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ ఇప్పటికే మంత్రులందరి పనితీరుపై అధిష్ఠానానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. కాగా, ఇటీవల జరిగిన విస్తరణలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని ఆశించి, నిరాశ చెందిన వారి గురించీ అధిష్ఠానంతో రేవంత్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతోపాటు ఇటీవల ప్రకటించిన పీసీసీ పదవులు, పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండురోజులుగా ఢిల్లీలోనే ఉండి.. అధిష్ఠానం పెద్దలతో వరుసగా సమావేశం కాగా, మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన హస్తినకు వచ్చారు. దీంతో ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు భారీగానే ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై రెండు బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. ఈ సభలకు హాజరు కావాల్సిందిగా రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలను రేవంత్‌రెడ్డి కోరగా.. వారిద్దరూ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అలాగే, 11 ఏళ్ల నరేంద్రమోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ సూచించినట్టు సమాచారం. కాగా, ఇందిరా భవన్‌లో అధిష్ఠానం పెద్దలతో సమావేశం ముగిసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా తన అధికారిక నివాసానికి చేరుకున్నారు. అనంతరం సాయంత్రం సునీల్ కనుగోలుతో రేవంత్ సుదీర్ఘంగా సమావేశమైనట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ పనితీరు తదితర అంశాలపై వీరి మధ్య కీలక చర్చ జరిగినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు అన్నీ ఈ వారంలోనే జరిగే అవకాశం ఉందంటున్నారు.

**త్వరలోనే మంత్రులకు శాఖల కేటాయింపు: వివేక్**

త్వరలోనే రాష్ట్ర మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని కొత్తగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. తనయుడు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి మంగళవారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరా భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చేతిలోనే మంత్రులకు శాఖల కేటాయింపు ఉంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించారని, శాఖల కేటాయింపులోనూ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు విషయమై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో సీఎం చర్చిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం తనకు సూచించిందని చెప్పారు.

## అఖిల పక్ష ఎంపీల ప్రతినిధి బృందంతో మోదీ



న్యూఢిల్లీ: పాకిస్థాన్ ప్రమేయమున్న ఉగ్రవాదంపై భారత్ వైఖరిని వివరించేందుకు ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రపంచ రాజధానుల్లో పర్యటించి వచ్చిన అఖిలపక్ష ప్రతినిధుల బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు సమావేశమయ్యారు. తమ పర్యటనల వివరాలను ఎంపీలతా ప్రధానితో పంచుకున్నారు. 50 మందికి పైగా ప్రతినిధులతో ఏడు బృందాలు ప్రపంచదేశాల్లో పాక్ వైఖరిని ఎండగడుతూ, ఉగ్రవాదంపై పోరులో భారత వాణిని బలంగా వినిపించడంపై కేంద్ర ఇప్పటికే అభినందనలు తెలియజేసింది. 33 దేశాల రాజధానులు, యూరోపియన్ యూనియన్‌లో పర్యటించిన ప్రతినిధుల బృందాల్లో మాజీ పార్లమెంటెరియన్లు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. విదేశీ పర్యటనలు ముగించుకుని వచ్చిన ప్రతినిధుల బృందం ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌ను కలుసుకుంది. పాకిస్థాన్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై భారత వైఖరిని బలంగా వినిపించిన సభ్యుల కృషి జైశంకర్ అభినందించారు. నాలుగు ప్రతినిధుల బృందాలకు ఎన్డీయే ఎంపీలు సారథ్యం వహించగా, వీరిలో బీజేపీకి చెందిన 2, జేడీయూ, శివసేనకు చెందిన చెరో ప్రతినిధి బృందం ఉంది. తక్కిన మూడు ప్రతినిధి బృందాలకు విపక్ష ఎంపీలు సారథ్యం వహిచారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీ (ఎస్పీ)లు ఒక్కో ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించాయి. బీజేపీ నేతలు రవిశంకర్ ప్రసాద్, బైజంయత్ పాండ, కాంగ్రెస్ నేత శశిథరూర్, జేడీయూ నేత సంజయ్ ఝా, శివసేన నేత శ్రీకాంత్ షిండే, డీఎంకే నేత కనిమొళి, ఎన్సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సులే సారథ్యంలో ఈ ప్రతినిధుల బృందాలు విదేశాల్లో పర్యటించాయి. టెర్రరిజంపై పోరులో అంతా ఏకతాటిపై ఉన్నామనే జాతీయ ఐక్యతా సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష ప్రతినిధుల బృందాలను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ వంటి నేతలు అధికార కూటమి సభ్యులతో కలిసి ప్రపంచ దేశాల్లో తమ వాణిని బలంగా వినిపించారు. మాజీ పార్లమెంటేరియన్లలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి వారు సైతం ఉగ్రవాదంపై పోరులో భారతదేశ ఐక్యతా సందేశాన్ని చాటారు.

## కర్ణాటకలో మళ్లీ కులగణన..

బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్టు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం తమను ఆదేశించినట్టు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. అధిష్ఠానం సూచనలు మేరకు కర్ణాటకలో కులగణన తిరిగి



చేపట్టనున్నట్టు ఈ సందర్భంగా డీకే శివకుమార్ ప్రకటించారు. కులగణనకు సంబంధించి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను క్రోడీకరించాలని అధిష్ఠానం.. సీఎంకు, తనకు చెప్పినట్టు ఆయన తెలిపారు. ఇంతకుముందు కులగణనలో తమను పరిగణనలోకి తీసుకోలేదని ఎవరైతే భావిస్తున్నారో వారికి మరో అవకాశం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి, ఒక ప్లాన్‌తో ముందుకు వస్తుందని, అందరికీ న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం గత ఏప్రిల్‌లో కులగణన సర్వే రిపోర్టును సమర్పించగా.. ఇందులో తప్పుడు లెక్కలు ఉన్నాయంటూ లింగాయత్, వొక్కలింగ కమ్యూనిటీలు ఆరోపించాయి. ఆసక్తికరంగా కేంద్రప్రభుత్వం సైతం జనగణనతోపాటు కులగణన నిర్వహిస్తామని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించింది. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణన చేపట్టనున్నట్టు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలోనే 2015లో కులగణన జరిగింది.

## హైపర్ సోనిక్ మిసైల్స్‌తో ప్రమాదం

### ఇస్రో మాజీ చీఫ్ కీలక కామెంట్స్



న్యూఢిల్లీ : ఆధునిక యుద్ధ తంత్రంలో గగనతల, సైబర్ దాడులకు వ్యూహాత్మక ప్రాధాన్యం పెరిగింది. ఈ నేపథ్యంలో ఇస్రో మాజీ చీఫ్ ఎస్.సోమనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైపర్ సోనిక్ క్షిపణులతో దేశ భద్రతకు ముప్పు పొంచి ఉందన్నారు. భూతల రక్షణ వ్యవస్థలతో వీటిని అడ్డుకోవడం కష్టమని అన్నారు. ఈ క్షిపణులపై నిఘా పెట్టి ముందస్తు హెచ్చరికలు జారీ చేసేందుకు వందల కొద్దీ ఉపగ్రహాలు అవసరమని స్పష్టం చేశారు. 'దేశ భద్రతలో అంతరిక్ష రంగం పాత్ర ఎంతటిదో ఇప్పుడు స్పష్టంగా తెలిసిపోయింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, భారత్-పాక్ ఘర్షణలు అంతరిక్ష పరిశోధనా రంగం ప్రాముఖ్యతను తేటతెల్లం చేశాయి. భవిష్యత్తులో 50 శాతం అంతరిక్ష రంగ ఉత్పత్తులు రక్షణ రంగానికి చెందినవే అవుతాయి. ఇకపై యుద్ధాలు అంటే శత్రు దేశాలను ఆక్రమించుకోవడం కాదు.. శత్రు దేశాల్లో సమస్యలు సృష్టించడమే లక్ష్యంగా దాడులు చేయడం. ఇలాంటి యుద్ధాల్లో శాటిలైట్‌లు సైన్యానికి కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థను అందిస్తాయి. శత్రువుల కదలికలపై నిఘా పెట్టేందుకు కీలకంగా మారతాయి' 'హైపర్ సోనిక్ మిసైల్స్‌ను భూతల రక్షణ వ్యవస్థలు అంత సులభంగా అడ్డుకోలేవు. కాబట్టి, వీటిపై నిఘా పెట్టే శాటిలైట్‌ల వ్యవస్థ అవసరం పెరిగింది. ఈ దిశగా ముందస్తు హెచ్చరికలు జారీ చేసేలా 500 శాటిలైట్‌లతో ఓ వ్యవస్థ ఏర్పాటుకు అమెరికా రెడీ అవుతోంది. భారత్ కూడా ఇలాంటి వ్యవస్థపై దృష్టి పెట్టాలి. ఇందుకు వందల కొద్దీ ఉపగ్రహాలు అవసరం. ఈ శాటిలైట్‌లకు విజిబుల్ ఇమేజింగ్ సామర్థ్యంతోపాటు నైట్ విజన్, థర్మల్, రాడార్, మల్టీ స్పెక్ట్రల్, హైపర్ స్పెక్ట్రల్ సెన్సార్లు ఉండాలి. ఈ సమాచారాన్ని విశ్లేషించి, ఫలితాలను భద్రతాదళాలకు చేరవేసేందుకు ఏఐ ఆధారిత ఎనలిటిక్స్ వ్యవస్థ ఉండాలి. శాటిలైట్‌లను కాపాడుకునే సామర్థ్యం కూడా ఉండాలి' అని అన్నారు.

## కాళేశ్వరాన్ని ఎప్పుడు ఆమోదించారు

- మంత్రివర్గ ఉపసంఘం ఎప్పుడు ఏర్పాటైంది?
- సబ్ కమిటీకి, బ్యారేజీలకు సంబంధం ఉందా? - మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించనున్న కమిషన్



**హైదరాబాద్, జూన్ 10:** కాళేశ్వరం బ్యారేజీల కుంగుబాటుపై విచారణలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌ను పక్కా ఆధారాలతో ప్రశ్నించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రకరకాల వాంగ్మూలాలు వచ్చిన నేపథ్యంలో ఆధారాలన్నింటినీ ముందు పెట్టి మరీ కేసీఆర్‌ను విచారించనున్నట్లు తెలిసింది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాల్లో ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్ నిర్ణయం మంత్రివర్గ ఉపసంఘం తీసుకుందని కమిషన్ ముందు పలువురు వాంగ్మూలం ఇవ్వగా.. తాజాగా మరో వాస్తవం వెలుగులోకి వచ్చింది. హరీశ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించాకే కాళేశ్వరం బ్యారేజీలపై, ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్‌పై నిర్ణయం తీసుకున్నారని వాదనలు వినిపిస్తుండగా.. మంత్రివర్గ ఉపసంఘానికి, కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధం లేదని తేలింది. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి రూ.2591 కోట్లతో అనుమతి ఇవ్వాలంటూ అప్పటి ఈఎన్‌సీ సి.మురళీధర్ 2016 ఫిబ్రవరి 18న ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా రు. వాటికి అనుగుణంగా ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీకి అనుమతినిస్తూ 2016 మార్చి 1న జీవో జారీ చేసింది. ఈ జీవో విడుదలైన 14 రోజుల తర్వాత అంటే 2016 మార్చి 15న మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ నాటి సీఎస్ రాజీవ్ శర్మ ఉత్తర్వులు ఇచ్చారు. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ చైర్మన్‌గా, మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావులను సభ్యులుగా నియమిస్తూ జీవో 655 జారీ చేశారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం మేరకే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని, కాళేశ్వరం నిర్మాణాన్ని క్యాబినెట్ ఆమోదించిందని ఇటీవల ఈటల కమిషన్ ఎదుట చెప్పారు. నాటి మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యుడిగా ఉన్న తుమ్మల దీన్ని ఖండించారు. మంత్రివర్గ ఉపసంఘానికి, మేడిగడ్డ నిర్మాణానికి సంబంధమే లేదని ప్రకటించారు. మరోవైపు హరీశ్ కూడా ఈటల వ్యాఖ్యలకు కొనసాగింపుగా సమాధానాలిచ్చారు. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) లేఖలతో పాటు వ్యాప్కోస్ నివేదిక తర్వాతే మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం చేపట్టినట్లు కమిషన్ ఎదుట వాం గ్మూలం ఇచ్చారు. వాస్తవానికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టడానికి అనుగుణంగా నివేదిక ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం వ్యాప్కోసకు పని అప్పగించినట్లు కమిషన్ గుర్తించింది.

## రూ.2,125 కోట్లు..

**రాష్ట్రంలోని 5 స్థానిక కంపెనీల్లో పెట్టుబడులు**

**పెట్టనున్న యూఏఈ సంస్థలు శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్**

**మూడేళ్లలో మరో రూ.24 వేల కోట్ల పెట్టుబడులు: శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జూన్ 10:** తెలంగాణకు మరో రూ.2125 కోట్ల పెట్టుబడులు రానున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. యూఏఈకి చెందిన శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ కంపెనీలు సంయుక్తంగా ఈ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఇందుకోసం రాష్ట్రానికి చెందిన ఐదు స్థానిక కంపెనీలతో ఈ రెండు సంస్థలు అవగాహన ఒప్పందం చేసుకున్నాయని అన్నారు.

ఈ ఒప్పందాలతో రాష్ట్రంలోని 5,020 మంది యువతకు కొత్తగా ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు విలేకరులతో మాట్లాడారు. "18 నెలల్లో 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఫలితంగా ప్రైవేటు రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి. ఈ ప్రయాణంలో ఈరోజు మరో గొప్ప అడుగు ముందుకేశాం" అని అన్నారు. శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్ లో రూ.1,360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్మెంట్స్ అడ్వైజర్స్‌లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్‌లో రూ.255 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి

# నందులాల్ అగర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 10**
కొత్తగూడెం గడ్డపై తాడిత పీడిత జనాల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల,బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, మండల సహాయ కార్యదర్శి ఎర్ర.రమేష్ గౌడ్ ఆరోపించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేస్తూ రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఊట్కూరి నర్సింహ్మా. మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నాడని ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీ లేని పోరాటం సాగించిన నీతి నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు యోధుడని, ఆవగింజంత కూడా అవినీతి మరక అంటని జననేత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందాడని అన్నారు. ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్



అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేశారని ఆ పిటీషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి నేడు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటీషన్ కొట్టివేసిందని అన్నారు.ఈ తీర్పు కమ్యూనిస్టుల నిబద్ధతకు నిజాయితీకి విలువలకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగే విధంగా ఉంటుందని అన్నారు. తక్షణమే నందులాల్ అగర్వాల్ కూనంనేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ , సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు వీరమళ్ళ వెంకటయ్య, గంగాపురం వెంకటయ్య,శివరాత్రి సమ్మయ్య, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి జూన్ 10**
పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మండలంలోని వివిధ గ్రామాలలోని పేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణి చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా పేదలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని, ప్రస్తుతం పేదలకు సన్నబియ్యం పంపిణి, పేద విద్యార్థులకు 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు అయిందని, గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ప్రస్తుత మన ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు, మండలానికి 586 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక సాగునీటి కాల్వలకు 500 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వెంటనే కాల్వలను అభివృద్ధి పరిచి త్వరలో సాగు నీరు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంతరెడ్డి పాలనలో నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరీ అయ్యాయని, ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని నీరు పేదలకు పంపిణి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఇండ్లు రానివారు సందేహ పడాల్సిన బాధ లేదని, అర్హులైన ప్రతి వారికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం కూలిపోయే ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, వలిగొండ పిఎసిఎస్ ఛైర్మెన్ సురకంటి వెంకటరెడ్డి,నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, బాథరాజు బాల్ నర్సింహా, గుఱ్ఱం లక్ష్మారెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాజేశ్వర్, వంగాల అశోక్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో జర్నలిస్టుల అక్రమ అరెస్టు లను ఖండించిన జర్నలిస్టు సంఘాలు

### అంబేద్కర్ సెంటర్లో వివిధ సంఘాలు పార్టీల నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన సెగ

**తొవ్వ, కేసముద్రం, జూన్ 10:**
సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టు, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళ వారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో టి యు డబ్ల్యూ (ఐ జేయూ), వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐజేయూ రాష్ట్ర నాయకులు బండి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి . వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టుల ను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని వాక్ స్వాతంత్యని కాలరాయడం దుర్మార్గపు చర్యని, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో దూది కట్ల



రామాచారి సుందర్ వెంకన్న,బొబ్బల యాకుబ్ రెడ్డి , శ్రీనివాస్, ధర్మచారి ,వెంకటేష్,వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు,

# కేసముద్రం స్టేషన్ హై స్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**తొవ్వ ,కేసముద్రం ,జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ఉపాధ్యాయ బృందం కేసముద్రం మున్సిపాలిటీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడిలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను కరపత్రాలు వాల్పోస్టర్లు మరియు ఆటోలో పాటల ద్వారా కార్యక్రమాలను వివరించడం జరిగింది.ఇందులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం బడిబాట సంబంధించిన పాటలు పాడి ప్రధాన కూడళ్ళలో బడిబాట కార్యక్రమం పై అవగాహన కలిగించడం జరిగింది.ప్రభుత్వ బడిలో అందించే సౌకర్యాలు కంప్యూటర్ విద్య,డిజిటల్ బోధన టిఎల్ఎం ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనము, ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ ,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం,అల్పాహారం, రాగిజావ, ఉచిత బుక్స్ ,నోట్ పుస్తకాలు వంటి విషయాలను వివరించడం జరిగింది.అలాగే కేసముద్రం పాఠశాల మండలంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఏకైక పాఠశాల కావున ఈ పథకం కింద ప్రతి సంవత్సరము ఒక ఫీల్డ్ విజిట్ ఒకటి విజ్ఞాన విహారయాత్ర ట్విన్నింగ్ స్కూల్ మరియు ఇతర చాలా సౌకర్యాలు అందిస్తున్నట్టు వివరించడం జరిగింది. ఈ సంవత్సరం కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల అత్యుత్తమ మార్కులు సాధించి మంచి ఫలితాలు పొందడం జరిగింది కావున ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అనుభవజ్ఞుల ఉపాధ్యాయులచే బోధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ ,మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి, రాజు, మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి ,నరసింహారెడ్డి, కృష్ణవేణి మధు, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య ,సురేష్, విజయ్ చందర్ ,లక్ష్మి కుమారి, భద్ర సింగ్, శ్రీవిద్య ,నాగయ్య, రాజేందర్ ,జ్యోతి, సత్యనారాయణ, అలాగే తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 10**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మేడి శ్రీనివాస్ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నీటిపారుదల కార్యనిర్వాహక రిటైర్డ్ ఇంజనీర్ బొడ్డు సురేందర్ రావు (సాలయ్య) 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.
రాజీమార్గమే రాజమార్గం

# 14న జరిగే లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

### మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి సబిత పిలుపు



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 10**
రాజీమార్గమే రాజ మార్గం ఈనెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీషలు పిలుపునిచ్చారు. మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన కోఆర్డినేషన్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల మరియు ఫిర్యాదుదారు యొక్క సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజ మార్గమని ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేం దుకు లోక్ ఆదళతును వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కాక్రమంలో రామన్నపేట మోత్కూరు, అడ్డగూడూరు, మల్లయ్య, నాగరాజు,నాగరాజు ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు ఆక్రమించి ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్న వారికి నోటీసులు జారీ

### -ఎస్సై తిరుపతి

**బయ్యారం,తోవ్వ,జూన్ 10**



గత కొన్ని రోజులుగా బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఇల్లందు –మహబూబాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులకు, ఇతర నిర్మాణాలు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో కలిసి రోడ్డు అక్రమించిన వారికీ మంగళవారం పోలీసులు నోటీసులను నేరుగా అందచేశారు. నోటీసులు అందుకున్న వారు వారం రోజుల్లో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఆర్అండ్ బి రహదారి డ్రైనేజీ అవతల షాపులు ఉండాలని లేని ఎడల చట్ట పరంగా చర్యలు తీసీకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20 సం,,లుగా మూత పడిన ప్రభుత్వ పాఠశాల.పునఃప్రారంభం

### -ఎమ్ఈఓ దేవేంద్ర చారి

**బయ్యారం,తోవ్వ,జూన్ 10**



బయ్యారం మండల పరిధిలో సుమారు 22 సంవత్సరాలుగా మూతపడ్డ మోట్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ దేవేంద్ర చారి మంగళవారం పునః ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా మొట్ల గూడెం గ్రామంలో బానోత్ రాజు– బేబీ దంపతులు ఎంఈఓ ఇంటింటికి తిరిగి గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శిని, పిల్లలు తల్లిదండ్రుల సహకారంతో 13 మంది పిల్లలను పాఠశాలలో నమోదు చేయించి ,గ్రామ పెద్దల సహకారంతో, అధికారుల సహాయంతో పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగనవాడి టీచర్, రాజు, బేబీ,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం,యాసంగి
# వరి సాగు ఆలస్యం చేయవద్దు

**"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా, రైతుల అవగాహన కార్యక్రమం**






**తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, జూన్,10:** మండలంలోని ఖానాపూర్ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతుల కోసం ప్రభుత్వం అనేక వ్యవసాయ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినప్పటికీ రైతులకు ఇంకా చేయవలసినది చాలా ఉంది అని, ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిగిన సందర్భంలో, వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు వ్యవసాయంలో అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశోధన ఫలితాన్ని చేరవేయాలనే ఉద్దేశంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ సంపదను 2040 నాటికి,250 లక్షల కోట్లు సృష్టించాలని లక్ష్యం పెట్టుకున్నది. రైతులు వ్యవసాయం లో వాతావరణ మార్పులను అనుసరించి, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఎగుమతికి అనువైన వరి రకాలు ఎంపిక చేసుకొని, అధిక లాభాలను అర్జించాలని వీలైనంతవరకు రైతులు నాణ్యమైనటువంటి విత్తనాలను తమంతట తామే తయారు చేసుకునే కార్యక్రమంలో భాగంగా, ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు నాణ్యమైన వరి మరియు పప్పు దినుసులకు సంబంధించిన విత్తనాలను ఉచితంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా పంపిణీ చేయడం జరిగింది. రైతులు విపరీతమైనటువంటి యూరియా, ఎరువులు, పురుగు, కలుపు మందులు నేలతో పాటు భూగర్భ జలాలు కలుషితమగునని వీటి వినియోగాన్ని సమతుల్యంగా నిర్ధారించిన మేరకే వాడాలని సూచించారు. శ్రీమతి డాక్టర్ సత్య శారద ఐఏఎస్ వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ మాట్లాడుతూ, వరి సాగు ఈ ప్రాంతంలో ఆలస్యంగా చేపట్టడం వలన ఆలస్యంగా కోతలకు వచ్చి అకాల వర్షాలతో గాని, ప్రకృతి వైపరీత్యాలతో గాని అనేకమైనటువంటి కష్టనష్టాలు రైతులు ఎదుర్కొనడం ప్రత్యక్షంగా మీరు మరియు మేము చూడడం జరిగింది. దీనికి పరిష్కారం చూపాలనే దిశలో భాగంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తల సమక్షంలో రైతులకు పెద్ద మొత్తంలో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి రైతులు తదనుగుణంగా ఈ వాన కాలంలో మరియు యాసంగిలో వరిని ఆయా వరి రకాల పరిమితిని బట్టి, నీటి వనరులను ఆధారంగా చేసుకుని సకాలంలో నాట్లు వేసుకొని, వరి పంటను ముందుగా కోసుకొని, అమ్ముకునేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని సూచించారు. గౌరవ నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారు రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ, వరి లోపల ఈ వానాకాలం మరియు యాసంగికి అనువైనటువంటి వరి రకాలను శాస్త్రవేత్తలు సూచించిన మేరకు సాగు చేసుకుని, ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్టం వాటిల్లకుండా, సాగు పద్ధతులను పాటిస్తూ జాగ్రత్త వహించాలని రైతులకు సూచించారు. దీనితోపాటు రసాయన ఎరువులను గాని పురుగుమందులను గాని విచక్షణ రహితంగా వాడినచో సాగుభూమి పూర్తిగా సారం కోల్పోయి చౌడు భూములుగా తయారై, పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రైతులు వారి అనుభవాలను పంచుకుంటూ, మాకు పాకాల సరస్సు ఆయకట్టు కింద, సాగునీటిని ముందుగా విడుదల చేయాలని కోరినారు. రైతుల కోరిక మేరకు నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిని , "ప్రస్తుతం పాకాల సరస్సులో సాగునీటికి అవసరమయ్యే నీరు ఉందా" అని తెలుసుకున్నారు. దానికి ఈ ఈ, నీటిపారుదల గారు బదిలిస్తూ "ఒక టీఎంసీ నీరు నిలువ ఉందని తెలిపినారు."అయితే, రైతుల ముందస్తుగా నారు పోయుటకు మరియు నాట్లు వేసుకోవడానికి వీలుగా జూలై 1 నుండి పాకాల సరస్సు నీరు విడుదల చేసినట్లయితే, అనుకూలంగా ఉంటుందని రైతుల కోరిన మేరకు సంబంధిత, ఈ ఈ , నీటిపారుదల గారిని నీటి విడుదలకు సిద్ధం చేసుకోవాలని ఆదేశించినారు. మెట్ట ప్రాంతపు పరిశోధనా సంస్థ, శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ, వ్యవసాయంతో పాటు రైతులకు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడే, శ్రీగంధం, టేకు మరియు మలబార్ వేప లాంటి ఫారెస్ట్రీ మొక్కలను పెంపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ఉమా రెడ్డి, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, నీటిపారుదల ఈఈ, వరంగల్,సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సంపేట కే. దామోదర్ రెడ్డి, కెవికె మామునూరు శాస్త్రవేత్త రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ,నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల వ్యవసాయ అధికారి ఖానాపూర్, శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఖానాపూర్ క్లస్టర్ ఆశాదీప్, సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండ.. భారత కమ్యూనిస్టు జెండా

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరి పల్లి వెంకన్న**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 10**
పేద ప్రజలకు అండ భారత కమ్యూనిస్టు పార్టీ జెండా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరిపల్లి వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని మునిగల వీడు గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ నీలం శ్యామల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు సిపిఐ సొంతమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర సిపిఐ పార్టీ దే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్లలో నిరంకుశ పాలన కొనసాగించిన కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో సిపిఐ ముందుంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యచరణ చేస్తామన్నారు అనంతరం గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు. గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శిగా ఎస్కె రఫీ. సహాయ కార్యదర్శిగా ఉప్పరబోయిన లక్ష్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి, సహాయ కార్యదర్శి తూటి వెంకటరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చిర్రా వెంకటేశ్వర్లు గౌడ్, ఎస్ కే రఫీ, దస్తగిరి, జనార్ధన్ ,చారి, నీలం సత్తయ్య, లక్ష్మణ్ , వెంకటయ్య మల్లేష్, శీను తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ జిల్లా నేత బాలాజీ నాయక్ జన్మదిన పేద ప్రజలకు శుభదినం

**మున్సిపల్ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 10**
కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ జన్మదినం పేద ప్రజలకు శుభదినము అని మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంతో పాటు, మండల కేంద్రంలో నీ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు బాలాజీ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించగా మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ లతోపాటు మండల నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ఆకర్షితులై తొలి నాళ్లలోనే నెల్లికుదురు పిఎసిఎస్ డైరెక్టర్ గా పదవి పొందడంతో పాటు జిల్లా కాంగ్రెస్ లో ఉపాధ్యక్షుడిగా పదవి పొందడం ఆయన మంచితనానికి నిదర్శనం అని పలువురు కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉన్నత పదవి పొందాలని ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బాలాజీ నాయక్ కు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జె ల్లా వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ గుగులోతు భాస్కర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్, నాయకులు ఆకుతోట సతీష్, ఇట్టే దేవేందర్ రెడ్డి, రావుల సతీష్, దాసరి ప్రకాష్, బొల్లు లింగమూర్తి, తుప్పతూరి రాజు,, చేన్నబోయిన శ్రీనివాస్, సురేష్ నాయక్, పనికర విజేందర్ తదితరులున్నారు.

## సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొన్న బైక్

**- వ్యక్తికి గాయాలు**



**బయ్యారం,తొవ్వ,జూన్ 10**
మండలంలోని ఆలిగేరు బ్రిడ్జి సమీపంలో సైకిల్ పై కట్టెలు వేసుకొని లక్ష్మయ్య అనే వ్యక్తి వెళుతుండగా మహబూబాబాద్ నుండి పల్సర్ బైక్ వాహన దారుడు వెనుక నుండి అదుపు తప్పి సైకిల్ ను ఢీ కొనడంతో సైకిల్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి.టు వీలర్ నడుపుతున్న అతనికి కూడా స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. తీవ్రగాయాలతో ఉన్న లక్ష్మయ్యను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## సిపిఐ మండల మూడవ మహా సభను జయప్రదం చేయండి

**సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న**




**తొవ్వ,గార్ల జూన్ 10**
గార్ల మండల పరిధిలోని కొత్తతండా గ్రామంలో బుధవారం నాడు సిపిఐ మండల మూడవ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ వంద సంవత్సరాలుగా ప్రజల పక్షాన పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ హాజరవుతున్నారు.మండల మహా సభను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దారావత్ వీరన్న, లావుడ్య భీముడు,సింగు రమేష్,మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేచరాజపల్లి రెవెన్యూ సదస్సులో
## పహాని రికార్డు మాయం

**అధికారులకు చెమటలు పట్టించినవైనం**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 10**
ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి సంబంధిత భూ సమస్యల కోసం అవగాహన సదస్సులు, అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మండలంలోని మెచ రాజుపల్లికి విచ్చేసిన అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టే క్రమంలో ఓ రైతు పహాని రికార్డు బుక్ ను దొంగిలించి తీసుకువెళ్లి తన భూమి రికార్డుల్లోకి ఎందుకు ఎక్కడం లేదంటూ అధికారులను నానా ఇబ్బందులు పెట్టి చెమటలు పట్టించగా స్థానిక నేతలు చొరవ చూపి అపహరణ చేసిన వ్యక్తితో మాట్లాడి శాంతిం పజేసి పహాని రికార్డును తిరిగి అధికారులకు అప్పగించినట్లు సమాచారం. ఏది ఏమైనా అధికారులు తమ వెంట తీసుకుపోయిన రికార్డులను భద్రపరుచుకోవడం మరిచిపోవడం వారి పనితీరుకు నిదర్శనం.

## కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అప్రజాస్వామికం

**తోవ్వ, మహబూబాబాద్, జూన్ 10:**
సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ కు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం



ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి జర్నలిస్ట్ ల నిరసన. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ల పట్ల కక్షపూరిత వైఖరి సరైనది కాదని,సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శరీనివాస రావు అక్రమ అరెస్టు పై వివిధ జర్నలిస్టు సంఘాల కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులు మద్ధినేని గుట్టయ్య, సి హెచ్ శ్రీనివాస్, ఉదయ్ ధీర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మీడియా పై ప్రభుత్వాల వైఖరిపై తీవ్రంగా స్పందించారు. అంతకు మించి ప్రభుత్వాలు విపరీతంగా ప్రవర్తించిన ఎడల ఐక్యంగా ఏకమై ఉద్యమంగా పోరాటానికి సిద్ధం అవుతామని రెండు తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేశారు.కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అప్రజాస్వామికం అన్నారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం అండగా నిలిచిన సందర్భంపై తీవ్రంగా సీనియర్లు జర్నలిస్టులు ఘాటుగా స్పందించారు. ఇలాంటి సంఘటనలు సహించేది లేదని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా ఏ ఉద్యమానికి ఐన సిద్దమే అన్నారు. నాల్గవ పీల్లర్ గా ఉన్న మీడియా పై అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కక్ష్య పూరక వ్యవహారం ప్రదర్శించడం ప్రజాస్వామ్య మూలాలను ధరించడమే వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జనం ఎదలో కుసుమంగా జగదీష్

**- ములుగు జిల్లా అభివృద్ధి కోసం పోటీపడి పనిచేసిన జగదీష్**

**- చిరకాలం గుర్తుండేలా మంత్రి సీతక్క నిర్ణయం...**



**కొత్తగూడ జూన్ 10 తొవ్వ:**
ములుగు జిల్లా ఏర్పడడంలో కీలక పాత్ర పోషించిన కుసుమ జగదీష్ ను ములుగు జిల్లా ప్రజలు మరువలేని రోజులు ఎన్నో ఉన్నాయి.కుసుమ జగదీశ్ 1976, ఆగస్టు 28న ఆదినారాయణ సులోచన దంపతులకు ములుగు జిల్లా, ములుగు మండలం లోని మల్లంపల్లి గ్రామంలో జన్మించడం జరిగింది. 1991లో మల్లంపల్లి పాఠశాలలో 10వ తరగతి,ములుగు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తి చేయడం జరిగింది.జగదీశ్ కు రమాదేవితో వివాహం వారికి ఒక కుమారుడు (వెంకట సత్యదేవ్), ఒక కుమార్తె (హరిచందన) జన్మించడం జరిగింది. తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించారు. తొలినాళ్ళలో పీపుల్స్‌వార్ సానుభూతిపరుడిగా ఉన్న జగదీశ్, తెలంగాణ జన సభలో కీలక నేతగా పనిచేశాడు.1991 నుండి 1994 వరకు గ్రామంలో విశ్వభారతి యూత్ ఆసోసియేషన్ ఏర్పాటుచేసి అనేక సామాజిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు.ఉద్యమ సమయంలో యూత్ ఆర్గనైజేషన్ లో పనిచేయడంతోపాటు అనేక నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రి



కేసీఆర్ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేస్తూ 2019 ఆగస్టులో ములుగు జిల్లాలో జరిగిన ఎన్నికల్లో ఏటూరునాగారం నుంచి అధిక మెజార్టీతో జెడ్పీటీసీగా గెలుపొంది.ములుగు జిల్లా తొలి జెడ్పీ చైర్మన్ గా నాలుగున్నర సంవత్సరాలపాటు పనిచేశాడు.భారత్ రాష్ట్ర సమితి ములుగు జిల్లా అధ్యక్షుడిగా, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఆనాడు ఎమ్మెల్యే సీతక్కతో పోటీపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ములుగు జిల్లా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహిస్తూ ములుగు జిల్లాకు జగదీష్, సీతక్క రెండు కండ్లుగా మారారు.రాజకీయాలకు అతీతంగా ఇద్దరు కలిసి పని చేశారు.సరిగ్గా 2023, ఏప్రిల్ 1న జగదీశ్ కు తొలిసారి గుండెపోటు రావడం అతని భార్య రమాదేవి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడగా, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది.2023, జూన్ 11న ఉదయం 10:30 నిమిషాలకు హనుమకొండ స్నేహనగర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురవ్వడంతో హనుమకొండలోని హాస్పిటల్ వైద్యులు చికిత్స అందిస్తున్న సమయంలోనే జగదీశ్ మరణించాడు. నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ జనం ఎదలో జగదీష్...గా మల్లంపల్లి మండలానికి మంత్రి సీతక్క జగదీష్ పేరు నామకరణం చేయడంతో జనంతో జగదీష్ గా చిరకాలం ఉండిపోయేలా గొప్ప నిర్ణయం మంత్రి సీతక్క తీసుకోవడం జరిగింది.

# చర్లలో ఘనంగా సిపీఐ 20వ మహాసభ

**- పేదల సమస్యలకు అండ ఎర్రజెండా నే**

**- ఆపరేషన్ కాగార్ ను ఆపండి - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

**- ఏజెన్సీలో పీస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి - సిపిఐ నేతలు భాగం హేమంతరావు, ఎస్కే సాబీర్ పాషా**




**చర్ల, జూన్ 10**
సిపిఐ చర్ల మండల 20వ మహాసభ మంగళవారం చర్ల సంతపాకల ప్రదేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు నూప తిరుపతి ఎగురవేయగా మహాసభ అమరులకు నివాళులు అర్పించింది. అనంతరం భాగం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా వందేళ్ళగా నిరంతరాయంగా అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాం అన్నారు. ప్రపంచం మొత్తం నేడు ఎర్రజెండ వైపు చూస్తుందని, అనేక దేశాలలో నేడు ఎర్రజెండా రెపరెపలాడుతోందని, రాబోయే రోజులన్నీ ఎర్రజెండా వే అని అన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లే వచ్చిందని చెప్పారు. ఇంకా అనేక ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు చదువుకునేందుకు కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులు మరమ్మతులు చేసి రైతాంగ రెండు పంటలకు సాగు నీరు అందించాలని, విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో నరేంద్ర మోడీ, అమిత్ షా లు నరమేధాన్ని చేస్తున్నారని, మావోయిస్టులు లేకుండా చేస్తే అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కారు చౌకగా దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టొచ్చని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. వెంటనే ఆపరేషన్ కంగారును నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్తో యుద్ధం ఏర్పడినప్పుడు పొరుగు శత్రుదేశంతో చర్చలు జరిపిన బిజెపి ప్రభుత్వం సొంత దేశంలో సిద్ధాంతాల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చిన నిలాఖరు నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారని, మావోయిస్టుల పేరిట ఆదివాసీలను హింసిస్తూ బిజెపి కాల్చి చంపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

**పీసా చట్టాన్ని అమలు చేయాలి**

ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆదివాసీలకే దక్కాల్సిన ఇసుక ర్యాంపుల్లో వారినే రేసింగ్ కాంట్రాక్టర్లు కూలీలుగా మారుస్తున్నారని, గిరిజన సంఘాల మధ్య చిచ్చుపెట్టి కొందరు పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక ర్యాంపుల పేరుతో ఇబ్బడి ముప్పడిగా వందల కోట్లు దండుకొందని, అలాంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగాఉండాలి**

అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష మాట్లాడుతూ స్థానిక సమస్యల ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లి జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటినుండే ప్రణాళికలు రచించాలని అన్నారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టులు ఉంటే ధైర్యంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడానికి అవకాశం ఉంటుందని, నేడు అసెంబ్లీలో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. స్థానికు ఎన్నికలు వస్తున్నందున గ్రామాల్లోకి కొన్ని గుంట నక్కలు వస్తుంటాయని, ఆశలు చూపించి మనసులు మార్చి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజుకో పార్టీ మారుస్తూ పూటకో కండవాని కప్పుకొని డబ్బుల కోసం కక్కుర్తి పడే అనేకమంది నాయకులు ఉన్నారని, కానీ నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నికార్స్ అయిన కమ్యూనిస్టులు కడదాకా ఎర్రజెండా తోనే ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టు కోవాలన్నారు.

**వలస ఆదివాసీలకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి**

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వలస ఆదివాసీల పిల్లలకు కుల దృవీకరణ పత్రాలు, పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందజేయాలని, ఏజెన్సీలో సాగు,తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు అంశాలపై మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలోనూపా పోతయ్య, నూప తిరుపతిరావు, పాలంచ రామారావు,పాలెం సత్యనారాయణ,నానిపల్లి భద్రం,కనితి మంగమ్మ, ఉప్పులూరి నాగరాజు, గుంజి మాల్యాద్రి. పొడియం ఆదిలక్ష్మి, కాకర్ల అనసూయ, కోడిరెక్కల రాజారావు,ఆంద్రు, వామనరావు, చల్లా. లక్ష్మీ నారాయణ, కోటి. ముత్యాల రావు, ఉప్పులూరి వెంకట నర్స మ్మ, కల్లూరి సీతారాములు, కట్టం నాగేశ్వరరావు, కట్టం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మిడిసిలేరులో బడిబాట కార్యక్రమం

**చర్ల, జూన్ 10**




చర్ల మండలంలో మంగళవారం చిన్న మిడిసిలేరులో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదువు తున్న పిల్లల తల్లితండ్రులును కలిసి మా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను, గుణాత్మక విద్యను, అందిస్తూ, ఉచిత ప్రోత్సాహ కాలతో వారానికి మూడు కోడిగుడ్డు లతో పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ తీసుకున్న వాలెంట్రైన్డు టీచర్స్ తో భోధన చేస్తున్నామని, కావున మా పాఠశాలలో పిల్లలను చేర్పించాలని డబ్బులు ఊరికే రావని, వృధాగా వేస్ట్ చేయక మా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మీ పిల్లలను చేర్పించండి అనీ, ప్రచారం చేసారు .ఈ కార్యక్రమం లో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపా ధ్యాయులు, ఎస్ఎస్ఎస్ రవికుమార్,ఉపాధ్యాయిని ఉపాద్యాయులు సీహెచ్ చంద్రకళ, కే రజని, పీ వెంకటేశ్వర్లు, ఏఏపీసీ సభ్యులు, స్వీపర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ పేటలో బడిబాట కార్యక్రమం




**చర్ల, జూన్ 10**
చర్ల మండలంలో ప్రొఫెసర్ 'జయశంకర్ బడిబాట ' 5వ రోజు డోర్ టు డోర్ క్యాంపైన్ లో భాగంగా చర్ల మండలంలోని ఏం పీ పీ ఎస్ , రైస్ పేట కాలనీ లలో మంగళవారం బడిబాట కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లితండ్రులు ను కలిసి మా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను, గుణాత్మక విద్య ను, అందిస్తూ, ఉచిత ప్రోత్సాహ కాలు తో, వారానికి మూడు కోడిగుడ్డు లతో పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ తీసుకున్న అర్హత కలిగిన టీచర్స్ తో భోధన చేస్తున్నామని, కావున మా పాఠశాలలో పిల్లలను చేర్పించాలని డబ్బులు వృధాగా వేస్ట్ చేయక, మా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మీ పిల్లలను చేర్పించండి అనీ, ప్రచారం చేసారు .ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, బి శ్రీనివాస్, ఉపాధ్యాయినిలు డి ధనలక్ష్మి,పీ అరుణ, కె స్వప్న, ఏ ఏ పీ సి సభ్యులు, స్వీపర్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనవాసీ పరిషత్ కి క్వింటాళ్ల బియ్యం వితరణ




**చర్ల, జూన్ 10**
ఆదివాసీ విద్యార్దులకు విద్యాబుద్ధులతో పాటు చక్కటి క్రమ శిక్షణ అందచేస్తున్న చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు దాతల సహకారం నూతన విద్యా సంవత్సరంలో ఆరంభమైనది. గత విద్యా సంవత్సరంలో సైతం పేద విద్యార్థుల చదువులతో పాటు వారికి అనేక సదుపాయాల కల్పనలో అనేక మంది దాతలు ముందుకు వచ్చిన విషయం విదితమే. చర్లకు చెందిన బుక్ స్టాల్ యజమాని చిల్లంచర్ల విశ్వేశ్వరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు, కుమార్తె కోటేశ్వరరావు, వెంకటసాయి, విజయలక్ష్మి వనవాసీ నిలయంకు రెండు క్వింటాల్ల బియ్యం వితరణగా అందజేసినారు. మంగళవారం వనవాసీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావుకు బియ్యం కొనుగోలుకు అవసరమైన రూ. 10 వేల నగదును కోటేశ్వరరావు అందచేసారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడారు. వనవాసీ విద్యార్దులకు ధన, వస్తు రూపేనా దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద ఆదివాసీ విద్యార్దుల జీవితాలలో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతకు నిలయ కమిటి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటి ఉపాద్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, కమిటి సభ్యుడు రాజేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సిరిసిల్ల రూరల్, జూన్ 10 :**
ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, పిల్లలందరిని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కటుకం రమేష్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్లలో మంగళవారం తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, బోయన్న గారి నారాయణల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని పట్టణంలోని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరిని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెంబర్‌షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్‌రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మోతీలాల్, టీఆర్‌టీఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్, మహేశుని లక్ష్మీనారాయణ, గోలీ రాధాకిషన్, ముత్తయ్యగారి నాగరాజు, జిల్లెల్ల శ్రీనివాస్‌గౌడ్, ఇప్పకాయల ప్రకాష్, రాజశేఖర్, దేవేందర్, పప్పుల శ్రీనివాస్, సామల రాములు, కుమారస్వామి, పులి ప్రవీన్‌కుమార్, కోల వినయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, కొమురయ్య, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, శ్రీనివాస రావు, మామిడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాక్‌లెస్ ఫొటోలతో ‘శ్రీలీల’

శ్రీలీల ఈపేరు తెలుగు నాట తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది సమయంలోనే తిరుగులేని గుర్తింపు దక్కించుకుని దక్షిణాదిన అప్రతిహాతంగా దూసుకు పోతోంది. ఇప్పటికే చేతిలో అర డజన్‌కు పైగా సినిమాలతో కెరీర్‌లో హై రేంజ్‌లో దూసుకెళుతుంది. తాజాగా బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టిన ఈ ముద్దుగమ్మ అక్కడ రెండు చిత్రాలు సైతం చేస్తుంది. అయితే సినిమాల పరంగా ఎంత బిజీగా ఉన్నా పర్సనల్ లైఫ్ మాత్రం మిస్సవకుండా చూసుకుంటోంది. ఇప్పటికే డాక్టర్ పూర్తి చేసిన శ్రీలీల సమయం దొరికితే ప్రైవేటు ఫొటో షూట్లు సైతం చేస్తూ తన అభిమానులను అలరిస్తోంది. ఫ్రీ టైంలో తను దత్త తీసుకున్న పిల్లలతో కాలక్షేపం చేస్తూ వారి ఆలనా పాలనా చూసుకుంటుంది. తాజాగా చీరకట్టులో బ్యాక్‌లెస్‌గా పోజులిస్తూ కుర్రకారును గిలిగింతలు పెట్టింది. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చేస్తున్నాయి. వాటిని చూసిన వారంతా అమ్మడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేయండి మరి.

### సినిమాకు రూ.18కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిన

# లేడి సూపర్‌స్టార్..!



నయనతార గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. తనదైన సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే దక్షిణాదిలో లేడి సూపర్‌స్టార్‌గా పేరును సాధించింది. రెండు దశాబ్దాలుగా సినిమాలు చేస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ హవా కొనసాగిస్తుంది. తాజాగా వార్తల్లో నిలిచింది. మెగాస్టార్ సినిమాలో జతకట్టనున్నది. ఈ ప్రతిష్టాత్మక మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్‌లో వార్త తెగ చెక్కర్లు కొడుతున్నది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ‘టెస్ట్’లో నయన్ కనిపించింది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని ఇద్దరు కవలలతో సరదాగా గడుపుతూ.. మరో వైపు వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నది. తొలిసారిగా బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్‌తో ‘జవాన్’ మూవీలో నటించగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీకి రూ. 12కోట్ల పారితోషకం అందుకున్నట్లు టాక్. అయితే, ఈ మూవీతో తన మార్కెట్‌ని దృష్టిలో పెంచుకొని రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసినట్లు టాక్. మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ భారీ బడ్జెట్ చిత్రం తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా నయన్‌ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. ఈ క్రమంలో లేడి సూపర్‌స్టార్‌ను సంప్రదించగా.. మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాక్. ప్రస్తుతం నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.నయన్ డిమాండ్‌కు నిర్మాతలు తలొగ్గితే.. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం అందుకున్న నటిగా నయన్ నిలువనున్నది. చిరంజీవి సరసన ఇప్పటికే నయన్ సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్‌లో మూడో చిత్రం వస్తుందా? లేదా? అనేది త్వరలోనే తేలనున్నది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం నయన్ ఏడు సినిమాల్లో నటిస్తున్నది. టాక్సిక్, మన్నగట్టి సిన్స్ 1960, డియర్ స్టూడెంట్, ఎంఎంఎంఎన్, అమ్మోరు తల్లి-2, హాయ్, రక్కాయి మూవీల్లో నటిస్తున్నది.


## ఆ కళ్లేంట్రా బాబు.. చూపుతోనే చంపేలా ఉంది!



గత సంవత్సరం రవితేజ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తెలుగు ఆడియెన్స్‌కు బాగా చేరువైంది మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే ఆ సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా తలుపుతట్టి ముద్దుగుమ్మకు క్షణం తీరిక లేకుండా కెరీర్ బిజీగా మారింది. ఇప్పటి వరకు చేసింది ఒక్క సినిమానే అయినా కుర్రకారు కలలరాణిగా అవతరించింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేసిన కింగ్డమ్ చిత్రం విడుదలకు రెడీ అవగా, రామ్, దుల్కర్ సల్మాన్ కాంత సినిమాలతో బిజీగా ఉంది. మరో రెండు చిత్రాలు లైన్‌లో ఉన్నాయి కూడా. అయితే మంగళవారం మే6న భాగ్య శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయా చిత్రాల మేకర్స్ భాగ్యశ్రీ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలు చూసిన వారంతా అందానికే వన్నె తెచ్చేలా.. అందానికే అసూయ వచ్చేలా భాగ్యశ్రీ భోర్సే ఉందంటూ కామెంట్లు చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## రస ‘రమ్యం’.. నవ పారిజాతం నయనానందకరం

ప్రస్తుతం సోషల్ మీడియా యూజర్స్‌కు ఎక్కువగా పరిచయం చేయాల్సిన అవసరం లేని నటి రమ్య పసుపులేటి గత ఐదారేండ్లుగా షార్ట్‌ఫిలింస్, చిన్న సినిమాలు చేస్తూ వచ్చిన అశించినంత గుర్తింపునకు నోచుకోలేక పోయింది. గతేడాది వచ్చిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాతో తన బబ్లీ లుక్స్, గ్లామర్‌తో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయింది. ఆ తర్వాత ఇప్పటివరకు చెప్పుకోతగ్గ ఏ పెద్ద సినిమాల్లో నటించకున్నా, రావాల్సినంత బ్రేక్ రాకున్నా ఎప్పుడూ వార్తల్లో ఉంటూనే వస్తోంది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉండే రమ్యకు ఫాలోవర్స్ సంఖ్య గట్టిగానే ఉంది. అందుకు తగ్గట్టుగా నిత్యం తన వెకేషన్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారును ముఖ్యంగా ఫాలోవర్స్‌ను మస్త్ గ్లామర్ ట్రీట్ ఇస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి వెకేషన్‌కు వెళ్లిన ఈ అచ్చ తెలుగు అందం రమ్య పసుపులేటి అక్కడ వివిధ భంగిమల్లో ఫొటోలు దిగుతూ నెట్టింట రచ్చ లేపుతోంది. గతంలో విజిట్ చేసిన బీచ్‌లలో మళ్లీ తిరుగుతూ అప్పటిలానే బికినీ వేర్‌లో సందడి చేసింది. ఇప్పుడు ఈ చిత్రమాలికలు నెట్టింట కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. మీరు ఇప్పటి వరకు చూడకుంటే ఇప్పుడే చూసేయండి మరి. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే అవకాశాల కోసం కష్టపడుతున్న ఈ తేలేత సోయగం రమ్య పసుపులేటి ఇటీవలే మెగాస్టార్ చిరంజీవి హీరోగా వస్తున్న విశ్వంభర సినిమాలో చెల్లి పాత్రకు సెలక్ట్ అయి అందరినీ అశ్చర్య పరిచింది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తొవ్వ

సామాన్యుని ఆవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

తేదీ :11-06-2025 www. thovva e papaer




నేడు కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్




## పులిని కొట్టాలే...!! ఈ..చిల్లర్ చిల్లర్ బరఖత్ కూడా ఉండట్లే...!!!

## సెల్ కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామ్యేల్ వ్యవహారం...



**తొవ్వ ,తుంగతుర్తి , జూన్ 10:**

పులిc కొట్టాలే...!! ఈ..చిల్లర చిల్లర బరఖత్ కూడా –ండటం లేదు మస్తు పైసలు ఖర్చు పెట్టిన అవి రికవరీ అవుతాయో లేదో అనే బాధలో వునాశీ అంటూ ఏకంగా కాంగ్రెస్ ఎమ్మెలేc వసూళ్ల పర్వం బహిరంగంగానే తెరలేపారు వివరాల్లోకి వెళితే లిక్కర్ సిండికేట్ cర్వాహకcల నుంచి తుంగతుర్తి ఎమ్మెలేc మందుల సామెల్ మామూళ్ళ వసూలు చేస్తూ కెమెరా కంటికి చిక్కారు వైన్స్ యజమానులతో ఎమ్మెలేc సామెల్ మామూళ్ళ ముచ్చట.. ఎcశీకల్లో కోట్లు ఖర్చు పెట్టా రికవరీ కావాలి, మళ్ళీ ఎcశీకల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు రోజుకc రూ లక్ష ఖర్చు వస్తుంది, డీజిల్ కc కూడా డబ్బులు లేవు, ప్రభఁత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు మీరిచ్చే మాములు నాకc టీ ఖర్చులకc కూడా సరిపోవు, నా మాట వినc వాc సంగతి చూస్తా అంటూ బెదిరింపులకc దిగారు .

## ఘనంగా డా: తుంగ బాలు  పుట్టినరోజు వేడుకలు - పాల్గొన్న మునుగోడు నియోజకవర్గం నాయకుడు కోలా శేఖర్




తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ , జూన్ 10:
ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో మునుగోడు నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం  ఉస్మానియ యూనివర్శిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్ వి  రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: తుంగ బాలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు'. ఈ కార్యక్రమానికి కోలా శేఖర్ ముదిరాజ్  పాల్గొని కేక్ కట్చేసి  స్వీట్లు పంచారు . ఈ సందర్భంగా కోలశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో  క్రియాశీలకపాత్ర పోషించారని తెలిపారు అదేవిధంగా అయన ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ మండల నాయకులు  పాల్గొన్నారు .

## పాకాల సరస్సు ను సందర్శించిన కలెక్టర్ సత్య శారద దేవి.....



తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్, 10:
పాకాల అభయారణ్యం, సరస్సు ప్రాంత పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వరంగల్ కలెక్టర్ సత్య శారదదేవి తెలిపారు. ఖానాపురం మండలం పాకాల సరస్సులో కలెక్టర్ బోటింగ్ చేయడం జరిగింది. అనంతరం బయోడైవర్సి పార్కు, బటర్ ఫ్లై పార్క్, ట్రేకింగ్, సైక్లింగ్ లను పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదన లను సిద్ధం చేయాలని అటవీ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఎఫ్ అనూజ్ అగర్వాల్, డిప్యూటీ ఆఫీసర్ రేనా, రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్,

# తీన్మార్ మల్లన్న నువేమైనా చేసుకో

## నా వీడియో మార్ఫింగ్ చేశారు ఎమ్మెల్యే మందుల



**తొవ్వ ,ప్రతినిధి, జూన్ 09:**
నా వీడియో మార్ఫింగ్ చేసి లేనిపోని వి నాకు ఆపాదిస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే  మందుల సామ్యేల్ అన్నారు అయన పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ నాపై పెరుగుతున్న ప్రజాదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు చేసిన కుట్ర చేస్తున్నారన్నారు ఒక దళితుడు ఎమ్మెల్యేగా ఉండడం ఇష్టం లేకనే నా పైన కుట్రలు చేస్తున్నారునా ఇంట్ల తిని నాకే విషం పెట్టి వెళ్ళారుతీన్మార్ మల్లన్న నాకు ఫోన్ చేసి నీ వీడియోలు ఇంకా ఉన్నాయని నన్ను బెదిరిస్తున్నాడు, అన్ని వీడియోలు మడిచి ఎక్కడైనా పెట్టుకోమని చెప్పిననన్ను బ్లాక్మెయిల్ చేసి, డబ్బులు వసూలు చేయడానికి తీన్మార్ మల్లన్న మనుషులు చేసిన కుట్రలో భాగంగానే నా మాటలు వక్రీకరించి వీడియో తీశారు  ఇంకోసారి బ్లాక్మెయిల్ చేయాలని చూస్తే తొక్కుతా....

## ఘనంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

తొవ్వ , తొర్రూరు  జూన్ 10 :





వాసవి క్లబ్  అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ  జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.  వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి శివాజీ యూత్ క్లబ్  ఆధ్వర్యంలో పట్టణంలో ఆయుష్ ఆయుర్వేద వైద్యశాల వద్ద మొక్కలు నాటారు .అనంతరం పట్టణంలో అన్నారం రోడ్డుకు బీదలకు అన్నదాన వితరణ చేశారు .ఇందుకు సహకరించిన మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారికి సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ సెక్రెటరీ చౌడారపు రాము, అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపారపు నిరంజన్ శివాజీ యూత్ క్లబ్ జోన్ చైర్మన్ సాయి తేజ, అధ్యక్షుడు సిహెచ్ నిఖిల్, క్లబ్ బాధ్యులు తమ్మి రమేష్ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ అధ్యక్షులు సాయినాథ్ మొక్కలు నాటే కార్యక్రమంలో అవోపా జిల్లా బాధ్యులు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ పీ కిరణ్ కుమార్ , పాల్గొని మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అనీయం అన్నారు, పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ బాధ్యులు తుమ్మేటి వెంకట్ రెడ్డి, యోగ శిక్షకులు స్పందన సంఘ బాధ్యులు పాల్గొనగా సుమారు 200 మందికి అన్నదాన వితరణ చేశారు.

## చిరుధాన్యాల ఉత్పత్తి వాటి పోషక విలువలు.........

## కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు .......



తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 10:
ఖానాపూర్ మండలం మంగళవానిపేట, భద్రతండ నందు వికసిత్ కృషి  సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి. సంజన రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యా పంటలు అయినా జొన్నలు,రాగులు, సజ్జలు అరికెలు,సామలు  కొర్రలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని, వాటిని ఆహారంలో భాగంగా వినియోగించుకోవడం వల్ల కలిగే పోషక విలువల గురించి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులకు పత్తి, మొక్కజొన్న మరియు వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చుని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో  భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి సంజనా రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, మత్స్య శాస్త్రవేత్త, డాక్టర్.జి .గణేష్, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అంకుశవాలి మరియు రాజకుమార్ పాల్గొన్నారు.

తొవ్వ

# ఝాన్సీ రెడ్డి కి పాలకుర్తి ఘనస్వాగతం

**తొవ్వ ,పాలకుర్తి ,జులై 10:**
టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు జరుపుకున్నారు . మంగళవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు..వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, . పూల వర్షం, డీజే సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు.అన్నారు వారి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది," అని తెలిపారు..అదే సమయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తాను," అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.









# ప్లెక్సీల తొలిగింపు కలకలం....!!

## పెట్టిన గంటలోనే ప్లెక్సీలు మాయం...!!!

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 10:**
బహుజనవాది డాక్టర్ వివేక్ పుట్టినరోజు ఈనెల 12వతేదీన ఉండగా మహబూబాబాద్ పట్టణంలో డాక్టర్ వివేక్ టీమ్ ఆద్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్లెక్సీలు గంటలోనే మాయం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు... మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ వివేక్ పుట్టినరోజువేడుకలకు ప్లెక్సీలు తీసివేయడంపై మండిపడుతున్న డిఎస్ఎఫ్ఐ నాయకులు, డాక్టర్ వివేక్ టీమ్ బాధ్యులు... తక్షణమే ప్లెక్సీలు తొలిగించిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న డాక్టర్ వివేక్ టీమ్ సిసి కెమేరాలు పరిశీలిస్తే ప్లెక్సీలు తొలిగించిన వ్యక్తులు చిక్కే అవకాశం...!!





**ఇది సంగతి .....**

**గుట్టలుగా పేరుకుపోయిన ఆర్టీఐ ధరకాస్తులు**

**అడిగితే ఇచ్చేవాడు దిక్కు లేడు ....**

**మహబూబాబాద్ జిల్లాలో వివిధ శాఖల్లో తొవ్వ ఆర్టీఐ ధరకాస్తుల పరిశీలన**

